'ప్రజావాణి'పై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- కలెక్టర్ యాస్మిన్ బాషా
- 48 మంది నుంచి అర్జీల స్వీకరణ

ప్రజావాణిలో అర్జీదారు సమస్యను తెలుసుకుంటున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, జూన్ 10: ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణిపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించారు. 48 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుపై తీసుకున్న చర్యలను రాష్ట్రస్థాయి అధికారులు, దరఖాస్తు దారుడికి భరోసా కల్పించేవిధంగా సమాచారం తెలియజేయాలన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, రాంబాబు, ఆర్డీవోలు పీ మధుసూదన్, శ్రీనివాస్ ఉన్నారు.

బడుల్లో సౌకర్యాలు కల్పించాలి..

విద్యాసంవత్సరం పునఃప్రారంభమవుతున్నందునా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాల కల్పనపై దృష్టిపెట్టాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ముఖ్యంగా తరగతి గదులను శుభ్రం చేయించాలని నిర్దేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ అందించాలన్నారు. గతేడాది ముగింపు సమయంలో మిగిలి పోయిన బియ్యం, ఇతర వంట సామగ్రి ఈ సంవత్సరం వాడకుండా కొత్తగా ఇండెంట్ సమర్పించి సరుకులు తీసుకోవాలన్నారు. హాస్టళ్లలో సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. స్కూళ్లు తెరిచేనాటికి యూనిఫాంలను సమకూర్చాలని డీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకాధికారులు పాఠశాలలను తనిఖీ చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించాలని సూచించారు. భగీరథ సర్వే పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలుచేయాలన్నారు. కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ బాటిళ్లకు బదులు స్టీల్ వాటర్ బాటిల్స్ వాడాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రత్యేకాధికారులు వారి పర్యటనలో ఎరువుల దుకాణాలను పరిశీలించాన్నారు. కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్లు దివాకర, పీ.రాంబాబు, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

జగిత్యాల, జూన్ 10: ఈ నెల 17న బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అదనపు కలెక్టర్ పీరాంబాబు ముస్లింలకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో మతపెద్దలు, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. పండుగ వేళ ఎలాంటి వదంతులు నమ్మకూడదన్నారు. స్లాటర్‌హౌస్‌లోనే మాంసం శుద్ధి చేయాలన్నారు. ధర్మపురిలో బల్దియా కమిషనర్‌తో చర్చించి తాత్కాలిక స్లాటర్ హౌస్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మవద్దని, పోలీసు అధికారులను సంప్రదించాలన్నారు. పలువురు మతపెద్దలు మాట్లాడుతూ పశువుల డాక్టర్ సర్టిఫికెట్ ఇచ్చిన పశువులనే వధిస్తామని తెలిపారు. అంతకు ముందు సహాయ సంచాలకులు నరేశ్‌పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గోవధ చట్టంపై వివరించారు. జిల్లాలో వెల్గటూరు మండలం రాజరాంపల్లి, ధర్మపురి మండలం రాయపట్నం, మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేట్, కొడిమ్యాల మండలం ఎన్ఎన్‌టీయూ క్రాస్‌రోడ్డు, రాయికల్ మండలం బోర్నపల్లిలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ రవీందర్, జిల్లా పశు సంవర్ధక అధికారి వేణుగోపాల్, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి వంశీధర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆర్ఎస్ చిత్రు, డీఎంవో ప్రకాశ్ పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రెండు బర్రెలు మృతి

మల్లాపూర్, జూన్ 10: మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన తేలు పెద్దిరాజం, శ్రీనివాస్‌కు చెందిన రెండు బర్రెలు సోమవారం గ్రామ శివారులో ప్రమాదవశత్తు విద్యుత్‌షాక్ తగిలి మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ. 1.50 లక్షలు ఉంటుదని బాధితులు తెలిపారు. కాగా సంఘటనా స్థలాన్ని విద్యుత్ అధికారులు సందర్శించి వివరాలు సేకరించారు.

12న ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

జగిత్యాల టౌన్, జూన్ 10: జిల్లా కేంద్రంలోని వీకేబీ ఫంక్షన్ హాల్‌లో ఆయిల్‌పామ్ సాగుపై ఈ నెల 12న బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్ పేర్కొన్నారు. ఈ సదస్సులో ఫ్రాన్స్, ఇండోనేషియా, మలేషియా నుంచి ఆయిల్ ఫామ్ శాస్త్రవేత్తలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగు చేసే రైతులకు సలహాలు, సూచనలు అందించనున్నట్లు తెలిపారు. కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు రాయితీపై మొక్కలు అందించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల రైతులు ఈ సదస్సులో పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్, జూన్10: జగిత్యాల మండలంలోని మోతె టౌన్ 11కేవీ ఫీడర్ మెయింటెనెన్స్, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎన్‌హెచ్ఎం జిల్లా కార్యవర్గం

బాలె పద్మ

వెన్న మహేశ్

జగిత్యాల, జూన్ 10: జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం నరసింహ తెలిపారు. జగిత్యాలలో సోమవారం జరిగిన కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలిగా బాలే పద్మ, గౌరవ అధ్యకుడిగా వెన్న మహేశ్, చీఫ్ అడ్వైజర్‌గా సుతారి రాములు, ప్రధాన కార్యదర్శిగా సింగం మాధురి ఎన్నికయారని వివరించారు.

ఐఎల్‌పీఏ నూతన కమిటీ ఎన్నిక

కోరుట్ల, జూన్ 10: పట్టణంలోని సీ ప్రభాకర్ భవన్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ ఆసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మగ్గిడి నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా ఫసియొద్దీన్, జనరల్ సెక్రటరీగా కుంచాల రామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా జాజాల రమేశ్, ట్రెజరర్‌గా గుగ్గిళ్ల రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నీరటి రమణ, గౌరవ సభ్యులుగా చెన్న విశ్వనాథం, వొటారి కారి శ్రీనివాస్, ఉమ, దీప, రమేశ్, సత్యనారాయణను స్టేట్ ప్రెసిడెంట్ దయ్య రాజారాం, కమిటీ మెంబర్ మేడి చల్మెల సుమలత సమక్షంలో ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

సారంగాపూర్, జూన్10: జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి భీమ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో సోమవారం సారథి కళాకారులు పరిసరాల పరిశుభ్రతపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. నీటి పొదుపు, వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కళాకారులు మహిపాల్, రాజేందర్, ప్రవీణ్, సురేశ్ నాయక్, అశోక్, రమేశ్, ప్రకాశ్, పోచయ్య, రాజ్‌కుమార్, రమ్య పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారుల డుమ్మా

కథలాపూర్, జూన్ 10 : కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి తహసీల్దార్ ముంతాజొద్దీన్, రెవెన్యూ సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు డుమ్మాకొట్టారు. వీరి తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా భూమి సమస్యలపై రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చాయని అధికారులు తెలిపారు.

కేసీఆర్ పాలనలోనే సర్కారు స్కూళ్లకు మహర్దశ

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- 'పది'లో బెస్ట్ జీపీఏ సాధించిన విద్యార్థులకు అభినందన


టెన్త్‌లో బెస్ట్ జీపీఏ సాధించిన విద్యార్థులతో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, జూన్ 10: కేసీఆర్ పాలనలోనే సర్కారు స్కూళ్లకు మహర్దశ వచ్చిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల 14వ వార్డు కొత్తవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన సంబు రాజేందర్ (9.5), ఎండీ రేహాన్ (9.3), అడిబా మహీన్ (9.3), గాజంగి సోనాక్షి (9.0), తిప్పర్తి సరస్వతి (8.8)ని సోమవారం అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో సర్కారు స్కూళ్లలో ఆంగ్లమాధ్యంలో బోధన అందించామని తెలిపారు. 'మన బస్తీ మన బడి'లో భాగంగా జగిత్యాలలో రూ.7 కోట్లతో స్కూళ్లల్లో మౌలిక కల్పించామన్నారు. పాఠశాలలో సన్న బియ్యం, నాణ్యమైన పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశామని చెప్పారు. పేద మధ్యతరగతి పిల్లల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకులాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో యూత్ నాయకులు కూతురు శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్, జూన్10: జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నేత నలువాల బొడ్డయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్మెన్ దావ వసంతా సురేశ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ములాసపు లక్ష్మి, లైశెట్టి నారాయణ, మహేశ్, యోహాన్ తదితరులు ఉన్నారు.

సారంగాపూర్, జూన్10: మండలంలోని పెంబట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు బింగి శ్రీనివాస్ సోమవారం మృతి చెందాడు. సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అలాగే జడ్పీటీసీ మేడి పెల్లి మనోహర్‌రెడ్డి, వైస్ఎంపీపీ సొల్లు సురేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, తేలు రాజు, మల్లేశం, గంగధర్, అశోక్ శ్రీనివాస్ తదితరులు కుటుంబీకులను పరామర్శించారు.

బీడీ కార్మికుల ఇండ్ల స్థలాల పరిశీలన

మల్యాల,జూన్ 10: మల్యాలలో బీడీ కార్మికులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను ఎంపీపీ ఆగంతం రవళి మండల తహసీల్దార్ మునీందర్‌తో కలసి పరిశీలించారు. పట్టాలు పంపిణీ చేసిన లబ్ధిదారులకు సర్వేయర్‌తో సర్వే చేయించి హద్దులు చూపడంతో పాటు చదును చేయించాలని మల్యాల పంచాయతీ ఈవో శ్రీకాంత్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, వంశీ, మల్లేశం గౌడ్, ప్రశాంత్, బండి రవి పాల్గొన్నారు.

బోరుబావి ప్రారంభం

కోరుట్ల రూరల్, జూన్ 10: మండలంలోని సంగెం వడ్డెర కాలనీలో బోరుబావిని కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల సత్యనారాయణ, సదానందచారి, రాంచందర్‌రావు, శంకర్‌గౌడ్, రాజగౌడ్, మహేశ్, నవీన్, మహేశ్, దేవయ్య, శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే చేర్పించండి

పెగడపల్లి: లింగాపూర్‌లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మల్యాల, జూన్ 10: మండలకేంద్రం లో ఉపాధ్యాయులు సోమవారం బడిబాట నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలపై అవగాహన కల్పించారు. పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎంపీపీ ఆగంతం రవళి పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు పాశ్చాత్య మోజులోపడి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పించవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు.

పెగడపల్లి మండలంలో..

పెగడపల్లి జూన్ 10: మండలకేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ స్కూళ్లలోని సౌకర్యాలపై అవగాహన కల్పించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.

అంగన్‌వాడీ ఆధ్వర్యంలో..

జగిత్యాల రూరల్, జూన్10: జగిత్యాల రూరల్ మండంలోని పొలాస గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం బడిబాట చేపట్టారు. గ్రామంలో ర్యాలీ తీసి చిన్నారులను అంగన్‌వాడీ స్కూల్‌లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటింటా మిషన్ భగీరథ సర్వే


కోరుట్ల రూరల్: పైడిమడుగులో సర్వే సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

కోరుట్ల రూరల్, జూన్ 10 : మండలంలోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా పై ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో నల్లాను లెక్కింపు సర్వేను సోమవారం చేపట్టారు. ఎంపీడీవో రామకృష్ణ పైడిమడుగు గ్రామంలో సిబ్బందికి పలు సూచనలిచ్చి సర్వేలో పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం,జూన్ 10: మిషన్ భగీరథ నల్లాలపై ఇంటింటా సర్వేను మండలంలోని 17 గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సోమవారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి నీటి సరఫరా, ప్రెషర్ తదితర వివరాలు సేకరించారు. పంచాయతీ కార్యదర్శులు, కారోబార్‌లు, వీఓఏలు, అంగన్‌వాడీ కార్యకర్తలు సర్వేలో పాలుపంచుకున్నారు.

మల్లాపూర్, జూన్ 10: మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బందిలు కలిసి సోమవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. మిషన్ భగీరథ కనెక్షన్ ఉందా, నీళ్లు వస్తున్నాయా? ఏదైన సమస్య ఉందా అనే అంశాలపై అడిగి తెలుసుకొని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఎంపీవో జగదీష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెగడపల్లి జూన్ 10: మండలంలోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథపై ఇంటింటా సర్వే చేపట్టామని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మద్దులపల్లి, నర్సింహునిపేట గ్రామాల్లో సిబ్బంది సర్వే చేపట్టగా ఎంపీడీవో పరిశీలించారు. నల్లా కనెక్షన్ ఉన్నదా? రోజుకు ఎంతమేర నీరు వస్తున్నది? ఏమైనా అంతరాయం కలుగుతున్నదా? తదితర వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. సోమవారం 1150 గృహాల్లో సర్వే చేశామని ఎంపీడీవో వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

సమావేశంలో నినాదాలు చేస్తున్న ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులు

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

జగిత్యాల, జూన్ 10: ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ఎన్‌హెచ్ఎం రాష్ట్ర అధ్యక్షుడు ఎం నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం ఆల్ క్యాడర్స్ జగిత్యాల జిల్లా సమావేశం ఆత్మరాం ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా పాల్గొన్నారు. ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సూతరి రాములు అధ్యక్షత వహించిన సమావేశంలో నరసింహ మాట్లాడారు. ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. రాజేశ్‌ఖన్నా మాట్లాడుతూ 510 జీవోను 4000 మందికి వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు, ఏఐటీయూసి జగిత్యా ల జిల్లా ప్రధాన కార్యదర్శి ముకర్రం, రెండో ఏఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మధురిమ, సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్నె సురేశ్, ఎన్‌హెచ్ఎం జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి వెన్నె మహేశ్, ఎన్‌హెచ్ఎం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎల్ సురేశ్‌నాయక్, పెద్దపెల్లి జిల్లా పబ్లిక్ హెల్త్ మేనేజర్ ముక్కెర అనిత, జగిత్యాల జిల్లా ఉద్యోగులు పద్మ , అనురాధ, మాధురి, వంశీక్రిష్ణ, జ్యోతి, విజయ, తిరుమలేశ్, విజ య, స్వర్ణ, సోని, రాధిక తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణ సేవా పరిషత్ కార్యవర్గం ప్రమాణం

ప్రమాణం స్వీకరిస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

కోరుట్ల, జూన్ 10: పట్టణంలోని వాసవీ కల్యాణ భవనంలో కోరుట్ల బ్రాహ్మణ సేవా పరిషత్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మన్న గారి శంకరశర్మ, గౌరవాధ్యక్షుడు సేనాపతి ప్రవీణాచార్యుల సమక్షంలో అధ్యక్షుడిగా పాలెపు రామకృష్ణశర్మ, ప్రధాన కార్యదర్శిగా కలకుంట్ల నితిన్ కుమార్, కోశాధికారిగా దండం రాజ్‌స్వరాజ్, ఉపాధ్యక్షులుగా బీర్నంది నర్సింహాచారి, బ్రహ్మన్నగారి కిషన్ శర్మ, పాలేపు శివరామకృష్ణ శర్మ, క్రమ శిక్షణ కమిటీ సభ్యులుగా నేరెళ్ల రామకృష్ణశాస్త్రీ, సగినవేటి సత్యారావు, తత్వాది రాజేంద్ర ప్రసాద్ శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులుగా దేశ్‌ముఖ్ ఫణింద్ర శర్మ, పాలెపు కార్తీక్ భరద్వాజ్ శర్మ, బ్రహ్మన్నగారి అరుణ్ శర్మ, గౌరవ సలహదారులుగా నారంభట్ల రమేశ్‌శర్మ, దేగామ ప్రదీప్‌శర్మ, నారంభట్ల శ్రీధర్‌శర్మ, సభ్యులుగా బస్వరాజ్ పూర్ణ చందర్, కంజర్ల మధుకృష్ణ, యువ జన విభాగం సభ్యుడిగా సేనాపతి ఆచార్య కృష్ణ చంద్ర ప్రమాణం చేశారు. వీరిని సంఘం బాధ్యులు అభినందించారు.

303 ఇసుక డంపులు స్వాధీనం

ఇసుక డంపులను చూపుతున్న పోలీసులు, అధికారులు

ధర్మపురి, జూన్ 10 : మండలంలోని రాయపట్నం శివారులో గోదావరి ఒడ్డున అక్రమంగా నిలువ ఉంచిన 303 ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. రాయపట్నం, తిమ్మాపూర్ వద్ద గోదావరి నది నుండి కొందరు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు సోమవారం దాడులు నిర్వహించామని ఆర్ఐ తెలిపారు. ఈ దాడుల్లో మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి రాజన్న ఆలయంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న రైతు సంఘం నాయకుడు

పెగడపల్లి జూన్ 10: మండలకేంద్రం లోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నర్సింహునిపేటకు చెందిన మండల రైతు సంఘం నాయకుడు భక్తులకు అన్నదానం చేశారు. వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా ప డాలని కోరుతూ, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో ఆలయ కమి టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి రాంచంద్రం, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు పార్థసారథి, శేఖర్, వెంకట్రావు, సత్యనారాయణ రెడ్డి, తిరుపతి, పోచమల్లు, రవి, రాజేశం, గంగరాజం, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ తదితరులు ఉన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం..

రాయికల్, జూన్ 10: మండలంలోని ఆల్లిపూర్ జడ్పీస్కూల్ 1990-91 టెన్త్ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఉదయాన్నే చేరుకున్నారు. పరస్పరం పలుకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. సెల్‌ఫోన్లలో సెల్ఫీలు తీసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం సామూహికంగా విందారగించి వీడ్కోలు చెప్పుకుంటూ ఇండ్లకు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు గంగారాం,రహీమ్, మురళి మనోహర్, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

'బేటీ బచావో బేటీపడావో' పై అవగాహన

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహిళా సాధికారత సభ్యులు

జగిత్యాల రూరల్, జూన్ 10: జగిత్యాల రూరల్ మండలం అంబారిపేటలో సోమవారం జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం మహిళలకు బేటీబచావో బేటీపడా వో పై అవగాహన కల్పించారు. మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉన్నప్పుడే మహిళల పై హింసను నిరోధించడం సాధ్యమవుతుందన్నారు. సఖీ 181, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, తదితర ట్రోల్ ఫ్రీ నంబర్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పథకంలోని వివరాలతో ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం టీమ్ గౌతమి, హిమాశ్రీ, వీవోఏ శేఖర్, సీసీ విద్య, సాగర్, కళావతి ఉన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న గోవుకు జీవం

గోవుకు చికిత్స చేస్తున్న పశువైద్యసిబ్బంది

జగిత్యాల రూరల్, జూన్ 10: ఫుడ్ పాయిజన్‌తో తీవ్ర అస్వస్థతకు గురైప్రాణాపాయ స్థితిలో ఉన్న గోవును పశువైద్య సిబ్బంది కాపాడారు. ఒక్క ఫోన్ కాల్‌కు స్పందించి సకాలంలో చికిత్స చేశారు. వివరాలు.. జగిత్యాల మం డల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం నుం చి ఓ ఆవు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. గమనించిన గడ్డం వేణు జిల్లా వెటర్నరీ అధికారులకు సమాచారం అందించాడు. వెంటనే స్పందించిన లక్ష్మీపూర్ లైవ్ స్టాక్ వెటర్నరీ అధికారి పూర్ణచందర్, రిటైర్డ్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ భూమయ్య సకాలంలో చికిత్స చేసి ఆవును రక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పు లి శ్రీధర్, గడ్డం వేణు, సూపరింటెండెం ట్ గంగాధర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మోకానిక్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.